# వాస్తవం

ఆదివారం
14.12.2025

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


## పంచాయతీ హెచ్చరికలు

**బీఆర్ఎస్** పని అయిపోయిందనేవారు తెల్సుకోవాల్సిన విషయం ఒక్కటుంది.పదేండ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం ఆ పార్టీకి తగిలింది కేవలం ఎదురుదెబ్బ మాత్రమే.ఈ గాయం మూలంగా ఇక బీఆర్ఎస్ పూర్తిగా నిర్వీర్య మైపోయిందని మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ సర్కారే అనేవారి వాదంలో నిజం ఎంత మాత్రం లేదనేది ఈ ఎన్నికల ఫలితాలే చక్కని ఉదాహరణ.

# మేల్కోకపోతే అంతే




రెండోవిడత,మూడోవిడత ఎన్నిక ల సంగతి పక్కనపెడితే మొత్తం మీద రేవంత్ సర్కార్ నిద్ర మేల్కోవాల్సిందే. లేని పోని బ్రమలు,ఆశలతో కేవలం ప్రచారం తోనే ప్రజలని మభ్యపెట్టొచ్చనుకుంటే పొరపాటే.కొన్ని సందర్భాల్లో ప్రచారంతో నెట్టుకుని రావచ్చు.అదిగో అల్లదిగో.. అంతా బ్రహ్మాండం అనే మితిమీరిన ప్రచారంతో పరాభవాన్నే మూటగట్టుకున్న రాజకీయ ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.





**కేసీఆర్ రెండోసారి** అధికారంలోకి రావడానికి కారణం బతుకమ్మ చీరలో ఇంకొకటో కాదు. అలాగే రేపొద్దున మళ్ళీ రేవంత్ రెడ్డి సర్కారే మళ్ళీ అధికారంలోకి రావాలంటే కేవలం ఇందిరమ్మ చీరలో ఇంకొటో కాదని తెల్సుకోగలగాలి.వాస్తవాలను మర చి కేవలం గ్రాఫిక్స్‌లోనో అంకెల గారడీ తోనే ప్రజలను మభ్యపెడితే ఆ రాజకీ యం ఒక్క చంద్రబాబు నాయుడి వంటి నేతకే సరిపోయింది కానీ...మిగతా నిష్ప్ర యోయజనమే.పంచాయతీ ఎన్నికల ఫలి తాల్లో మెజార్టీ స్థానాల్లో అధికార పార్టీ విజయం సాధించినా ప్రతిపక్ష పార్టీలు కూడా ఘననీయ ఫలితాలను సాధించ డంపై సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజల అవసరాలను తీర్చడంలో వారి అంచనాలను అందుకోవడంలో విఫలం చెందుతున్నామనే సత్యాన్ని అర్థం చేసుకోవాలి.

- తొలివిడత పల్లె పోరు ఫలితాలు రేవంత్ సర్కార్‌కు హెచ్చరికనే
- నేలవిడిచి సాము చేయడం మానుకోవాలి
- అదిగో ఫ్యూచర్ ఇదిగో సిటీ అనడం ప్రచారానికే
- ఉచిత విద్య,వైద్యమే నిలబెట్టే వాస్తవం
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కారే
- పల్లెల్లో పట్టులేని కమలం

# నాపై కుట్రలు

- అన్ని విషయాలు బయటపెడతా..
- నేను ఏ పార్టీలో ఉండాలో ప్రజలే తేల్చుకుంటారు
- సమయమే డిసైడ్ చేస్తుంది
- ఈటల రాజేందర్ షాకింగ్ కామెంట్స్

**హనుమకొండ, డిసెంబరు13 :**

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండి పడ్డారు. శనివారం కమలాపూర్‌లో ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు.వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారన్నారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లని కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పై ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఫలితాలను బట్టి అర్థం చేసుకోవాలని చెప్పుకొచ్చారు. సింగరేణిలో క్వార్టర్స్ బాగుచేయడానికి పైసలు లేవా అని ప్రశ్నించారు. సింగరేణి డబ్బులతో తన ఫుట్‌బాల్ ట్రైనింగ్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి వందల కోట్లు ఖర్చు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కోట్ల రూపాయలు దోపిడీ చేశారని కవిత ఆరోపిస్తున్నారని అన్నారు ఈటల రాజేందర్. ఆరోపణలు వస్తున్న బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వల్లకాడులా మారే పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పేదల ఇళ్లను కూలుస్తుందా?.. పెద్దల ఆస్తులను కాపాడుతుందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

గ్రామాల అభివృద్ధిలో తన వంతు సహకారం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. తన స్వగ్రామం కమలాపూర్‌లో తనను తొక్కేయాలని చూశారని ఆరోపించారు. కొంతమంది తన గురించి మాట్లాడారని.. వాళ్లను ప్రజలు తొక్కేశారని విమర్శించారు. నిస్వార్థంతో పనిచేసే తమ అభ్యర్థులను గెలిపించినందుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈటల రాజేందర్.సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్ లాగా మారారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పైసలు లేకున్నా రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజ్‌మెంట్ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీడియాలో మేనేజ్ చేయడం తప్పా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు ఈటల రాజేందర్.



## నేడే రెండో దశ
## పల్లెపోరు

రాష్ట్రవ్యాప్తంగా 3,911 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు

4



# ఆధ్యాత్మికం అయ్యప్ప మాల ధారణ

### ప్రత్యేక పూజలతో సందడిగా మణికంఠుని ఆలయాలు

### మార్మోగుతున్న స్వామి నామస్మరణం

**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

కోరిన కోరికలు తీర్చే స్వామి అయ్యప్ప. మణికంఠుని భక్తితో పూజిస్తే సమస్యల గుండాల నుండి గట్టెక్కిస్తాడని భక్తుల విశ్వాసం. అయ్యప్ప మాల ధారణ అనేది 41 రోజుల పాటు ఉండే కఠోరమైన ఆ ధ్యాత్మికతతో కూడిన దీక్ష. మాలధారణ తో ఆధ్యాత్మికత ఆనందం పొందుతారు. అయ్యప్ప స్వాములతో ఆధ్యాత్మికత సంద డి నెలకొంటున్నది. తొలిసారి మాలవేసే కన్నెసాములతో పాటు వరుసగా కత్తిస్వా మి, గంట స్వామి, గధస్వామి, గురుస్వా ములుగా పిలుస్తారు. 18, అంతకన్నా ఎక్కువ సార్లు మాల ధరించిన వారిని 'నారికేళ స్వామి' అని సంబోధిస్తారు. 41 రోజులపాటు కఠోర నియమాలు పాటిస్తూ నిష్టగా పూజా కార్యక్రమాలను చేస్తారు. తనువు, మనస్సును చెడు నుంచి మంచి మార్గం వైపు మళ్ళించే దీక్ష అయ్యప్ప మాలధారణ. అయ్యప్ప మాల దారులు 108 రుద్రాక్షలతో అయ్యప్ప స్వామి ప్రతి మను కలిగిన మాలను గురుస్వామి ద్వా రా ధరించి , నల్లని బట్టలతో స్వామియే శరణం అయ్యప్ప అని జపిస్తుంటారు. భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అం టూ మణికంఠుని సేవలో తరిస్తుంటారు. దీక్ష వల్ల వచ్చే మానసిక ఆనందం, ఆత్మ పరిశీలన శక్తి, ఆధ్యాత్మిక ఆనందం అ య్యప్ప స్వాములు పొందుతారు. తెల్లవా రుజామున, సాయంత్రం వేళల్లో చల్లని నీటితో స్నానం ఆచరించి భక్తిశ్రద్ధలతో స్వామివారి పూజ చేస్తారు. ఒక పూట భోజనం, అల్పాహారంగా ఫలహారం తీసు కుంటారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు చెడు లక్షణాలు విడిచిపెట్టి మంచి లక్షణాలు అలవాటు చేసుకోవడా నికి 18 మెట్ల పడిపూజ చేస్తారు. పూజ లో భాగంగా అయ్యప్ప స్వామికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. పడి పూజలో స్వాములు పాల్గొని భజన కా ర్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. అయ్యప్ప మాల ధారణ చెడు నడక, ఆలోచనలు, ప్రవర్తనల నుంచి దూరం చేసి సత్ప్రవర్తనకు దగ్గరజేస్తుంది. 41 రోజులు దీక్ష పూర్తి చేసిన తర్వాత ఇరు ముడికి అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. అందరిని దేవుని ప్రతిరూపంగా చూస్తూ భక్తితో మెలుగుతారు. ప్రతివారి అయ్య ప్ప స్వామి ప్రతి రూపంగా భావించి 'స్వామి' అని సంబోధిస్తారు.

**మణికంఠుని దీక్షతో ఆరోగ్యం :**

మణికంఠుని మండల దీక్షతో ఆధ్యాత్మిక, మానసిక ప్రశాంతతో లభిస్తుందని భక్తుల నమ్మకం. శాస్త్రీయం ప్రకారం పురాతన కాలం నుంచి కొన్ని రకాలైన వ్యాధులకు ఆయుర్వేద చికిత్స చేయడానికి మండల కాలం ప్రామాణికంగా వాడుతున్నారు. చన్నీటి స్నానం, ఒక్క పూట భోజనం, దేవతా రాధన వంటి అలవాట్లు మనిషి జీవితంపై చక్క టి ప్రభావం చూపుతా యి. తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో చల్లని నీటితో శిర స్నానాలు చేయడం వల్ల మెదడులోని సున్నిత నరాలు స్పందించి ఏకాగ్రత, ఉత్తేజం కలగడమే కాకుండా శరీరంలోని వేడి కూడా సమతుల్యమవుతుంది. వనమూ లికలతో తయారయ్యే విభూతి యాంటీ బాక్టీరియల్‌గా పనిచేసి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుం. కాళ్లకు చెప్పులు ధరించకుండా నవడవడం వల్ల భూ మిపై ఉండే చిన్న చిన్న రాళ్లు, మట్టి గడ్డలు పాదాలకు సున్నితంగా గుచ్చుకుని ఓ రకంగా ఆక్యూపంక్చర్ చర్య జరిగి నరాలకు స్పందన కలుగుతుంది. దీంతో శరీరంలో రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగు పడుతుంది. ఒంటి పూట భోజనం చేయ డం వల్ల జీర్ణవ్యవస్థ క్రమబద్ధీకరించ బడుతుంది. అయ్యప్ప దీక్షతో మానసిక, శారీరక ఉత్తేజం కలిగి అత్మస్థైర్యం, ఏకాగ్రత పెంపొందుతాయి.





**నియమాలు పాటించాలి...**

స్వామి మాలధారణ దీక్ష తీసుకొన్న వారు ఖచ్చితంగా నియమాలు పాటించాలి. తెల్లారకముందే నిద్ర లేచి చన్నీటి స్నానం చేసి శరణు ఘోష చేసి స్వామికి నైవేద్యం పెట్టాలి. జుట్టు కత్తిరింపు, ధూమపానం, మందు తాగటం, మాంసాహారం భుజిం చడం చేయకూడదు.

**- రాంరెడ్డి, గాజుల రామారం**



**దీక్ష కఠినమైనది...**

అయ్యప్పదీక్ష ఎంతో కఠినమైంది. ప్రస్తుత కాలంలో మనిషి సక్రమమార్గంలో పయ నించాలంటే అయ్యప్పమాల ధారణ చాలా అవసరం. మండల రోజుల దీక్ష మనిషిని చెడు నడక, ఆలోచనలు, ప్రవర్తనల నుంచి దూరం చేసి సత్ప్రవర్తనకు దగ్గరజేస్తుంది.

**- వెంకట్, గాజుల రామారం**




## వాస్తవంతో కదలిక..

# బీసీ హాస్టల్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**వాస్తవం: కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటా రం మండలంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో నెలకొన్న మౌ లిక వసతుల సమస్యలను వాస్తవం దినపత్రిక శుక్రవా రం విపులంగా ప్రచురించింది. ఈ కథనం వెలువడిన వెంటనే సంబంధిత అధికారులు అప్రమత్తమై, హాస్టల్ పరిస్థితులపై తక్షణమే స్పందించారు. వార్త ప్రచురణతో అలర్ట్ అయిన అధికారులు హాస్టల్‌ను పరిశీలించి, వి ద్యార్థులు ఎదు ర్కొంటున్న ప్రధాన ఇబ్బందులపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యకు పరిష్కా రంగా వాటర్ ట్యాంక్‌ను వెంటనే శుభ్రం చేయించడం తో పాటు, శుభ్రమైన నీటి సరఫరాకు చర్యలు చేపట్టా రు. అలాగే, హాస్ట ల్‌లో నెలకొన్న ఇతర మౌలిక వస




తుల లోపాలపై కూడా దృష్టి సారించిన అధికారులు, అవసరమైన మరమ్మతులు, శుభ్రత చర్యలు, విద్యార్థుల సౌకర్యాలకు సంబంధించి పరిష్కార చర్యలను ప్రారం భించినట్లు సమాచారం.



# అర్హులందరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుంది**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**ఇల్లంతకుంట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన**





**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో ఈ నెల 14 న (ఆదివారం) 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910, ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికా రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు

# పటిష్ట పోలీస్ బందోబస్తు

**అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఈసందర్భంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శనివారం ఎన్నికల విధులకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. రెండవ విడత ఎన్నికల నిర్వహణకు రూట్ మొబైల్స్ 26 జోనల్ టీమ్స్, 7 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), క్విక్ రియాక్షన్ టీమ్స్ 3,స్ట్రయికింగ్ ఫోర్స్ 2 ఏర్పాటు చేసి మొత్తం 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ సమయంలో, కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోను పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని సూచించారు. రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్ లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వెంట జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య,సిఐ లు,ఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.



**నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు**

# ఘన సన్మానం

**వాస్తవం : వేములవాడ ఆర్ సి**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ కలిసి ప్రత్యేకంగా సన్మానించడం విశేషం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమర్థవంతమైన పాలన అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి చేరవేయడంలో ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి**

# గెలుపు కోరుతూ ప్రచారం



**డోర్నకల్ : వాస్తవం**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దబ్బా శీను, గెలుపు కోసం డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. దబ్బా శీను కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ పురవీధుల్లో తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దబ్బా శ్రీనును ప్రజలు గెలిపిస్తే ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర, గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని చెప్పారు. దబ్బా చిన్నతనం నుండి గ్రామ ప్రజలకు తలలో నాలుకగా ఉండే వ్యక్తి అని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే దబ్బా శ్రీను కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# నేడే మలివిడత పల్లె పోరు

- ఉదయం 7 గంటల నుంచే షురూ
- 38,337 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్
- రాష్ట్రంలో 3,911 సర్పంచ్ స్థానాల్లో 12,782 మంది అభ్యర్థులు పోటీ
- 37,743 పోలింగ్ సిబ్బంది విధులు
- 46,026 బ్యాలెట్ బాక్సులు సిద్ధం




## రెండో విడత ఎన్నికల వివరాలు

ఎన్నికలు జరిగే జిల్లాలు: 31
మండలాల సంఖ్య: 193
నోటిఫికేషన్ ఇచ్చిన జీపీలు: 4,333
నామినేషన్లు రాని జీపీలు: 5
ఏకగ్రీవమైన జీపీలు: 415
ఎన్నికలు నిలిచిన జీపీలు: 2
పోలింగ్ జరిగే జీపీలు: 3,911
సర్పంచ్ అభ్యర్థులు: 12,782

నోటిఫికేషన్ ఇచ్చిన వార్డులు : 38,350
నామినేషన్లు రాని వార్డులు: 108
ఏకగ్రీవమైన వార్డులు: 8,307
ఎన్నికలు నిలిచిన వార్డులు : 18
పోలింగ్ జరిగే వార్డులు: 29,917
పోటీలో ఉన్న అభ్యర్థులు: 71,071
పోలింగ్ స్టేషన్ల సంఖ్య : 38,337
మొత్తం ఓటర్ల సంఖ్య: 57,22,665
పోలింగ్ జరిగే తేదీ : డిసెంబర్ 14

**హైదరాబాద్, డిసెంబర్ 13**

రాష్ట్రంలో రెండో విడత పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు పోలింగ్ ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. అనంతరం ఉప సర్పంచ్‌ను కూడా ఎన్నుకుంటారు. పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎన్నికల అధికారులు పూర్తిచేశారు. ఇప్పటికే ఎన్నికల అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బంది సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి అన్నింటినీ సిద్ధం చేసి ఉంచారు. ఏజెంట్ల సీటింగ్, సీక్రెట్ పోలింగ్ కంటెయినర్ ఏర్పాట్లను పూర్తి చేశారు. వెబ్‌కాస్టింగ్‌కు అంతా సిద్ధం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని ప్రాంతాలు మినహా 3,769 పోలింగ్ స్టేషన్ల నుంచి వెబ్‌కాస్టింగ్ చేస్తున్నారు. ఈ వెబ్‌కాస్టింగ్‌ను మూడుచోట్ల నుంచి ఎన్నికల అధికారు లు, పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎస్ఈసీ కార్యాలయం నుంచి కమిషనర్, జిల్లా కేంద్రాల నుంచి కలెక్టర్లు, ఎస్పీలు పోలింగ్ సరళిని వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తున్నారు. రెండో విడత పోలింగ్ కోసం 4,593 మంది రిటర్నింగ్ అధికారులను, 30,661 మంది పోలింగ్ సిబ్బందిని ఎన్నికల అధికారులు నియమించారు. ఈ విడత కూడా మొత్తం 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటుచేశారు. 46,026 బ్యాలెట్ బాక్సులు ఈ ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు.

### సర్పంచ్ స్థానాల బరిలో 12,782 మంది

రెండో విడతలో మొత్తం 4,333 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీచేసింది. వీటిలో 5 గ్రామ పంచాయతీలకు వివిధ కారణాలతో నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామాల్లో ఎన్నికల నిర్వహణపై కోర్టు స్టే విధించింది. మరో 415 గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 గ్రామాల్లో ఆదివారం పోలింగ్ జరుగుతుంది. ఆయా పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 12,782 మంది పోటీలో ఉన్నారు.
రెండో దఫాలో మొత్తం 57,22,665 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 27,96,006 పురుషులు, 29,26,306 మంది మహిళలు ఉండగా, మరో 153 మంది ఇతరులు ఉన్నారు. మొత్తం 38,350 వార్డులకు నోటిఫికేషన్ ఇవ్వగా, 108 వార్డులకు నామినేషన్లు రాలేదు. మరో 8,307 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మరో 18 వార్డుల్లో ఎన్నికల నిర్వహణపై స్టే ఉన్నది. మిగిలిన 29,917 వార్డులకు ఎన్నికలు జరుగనుండగా, 71,071 మంది పోటీలో ఉన్నారు. రెండో విడత ఎన్నికల కోసం 38,337 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు.

### రేపటితో తుది విడత ప్రచారానికి ముగింపు

తుది విడత పంచాయతీలకు ఈ నెల 17న పోలింగ్ జరుగుతున్నది. దీంతో 15న సాయంత్రం ఐదు గంటలతో ప్రచారం ముగియనున్నది. ఈవిడతలో 3,752 సర్పంచ్ స్థానాలకు 12,640 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఒక్కో సీటు కోసం ముగ్గురు పోటీ పడుతున్నారు. ప్రచారానికి ఇక రెండ్రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభ్యర్థులు జోరు పెంచారు. దూరప్రాంతాల్లో ఉన్నవారిని సైతం ఓటింగ్ రోజు రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అభ్యర్థులు రోజూ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

### 8.59 కోట్ల సొత్తు సీజ్

రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చిన నాటి నుంచి శనివారం వరకు రూ. 8.59 కోట్ల సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈసీ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. 912 లైసెన్స్‌డ్ ఆయుధాలను, రూ. 2,02, 84,590 నగదు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. రూ. 3.46 కోట్ల విలువైన మద్యం, రూ. 2.28 కోట్ల విలువైన రూ. 2.28 కోట్ల డ్రగ్స్, రూ. 12.15 లక్షల ఆభరణాలు, రూ. 69.16 లక్షల ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘన కింద 3,675 కేసులు నమోదు చేశామని తెలిపారు. బీఎన్ఎస్ సెక్షన్ల కింద 33,262 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు.

**రెండో విడత ఎన్నికల వివరాలు**

ఎన్నికలు జరిగే జిల్లాలు: 31
మండలాల సంఖ్య: 193
నోటిఫికేషన్ ఇచ్చిన జీపీలు: 4,333
నామినేషన్లు రాని జీపీలు: 5
ఏకగ్రీవమైన జీపీలు: 415
ఎన్నికలు నిలిచిన జీపీలు: 2
పోలింగ్ జరిగే జీపీలు: 3,911
సర్పంచ్ అభ్యర్థులు: 12,782

**నోటిఫికేషన్ ఇచ్చిన వార్డులు: 38,350**

నామినేషన్లు రాని వార్డులు: 108
ఏకగ్రీవమైన వార్డులు: 8,307
ఎన్నికలు నిలిచిన వార్డులు : 18
పోలింగ్ జరిగే వార్డులు: 29,917
పోటీలో ఉన్న అభ్యర్థులు: 71,071
పోలింగ్ స్టేషన్ల సంఖ్య : 38,337
మొత్తం ఓటర్ల సంఖ్య: 57,22,665
పోలింగ్ జరిగే తేదీ: డిసెంబర్ 14

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి



**బిఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి**

**జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్**

**వాస్తవం: మందమర్రి డిసెంబర్ 13:**

మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని జిల్లా బిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ బాల్క సుమన్ కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని అందుగులపేట, సారంగపల్లి, ఆదిల్ పేట, పొన్నారం, వెంకటాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిపిస్తే పరిశ్ర మలు స్థాపించి 45వేల మంది యువకులకు ఉపాధి కల్పిస్తానని మంత్రి వివేక్ హామీ ఇచ్చి రెండు సంవత్స రాలు పూర్తవుతున్నప్పటికీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం మాని తన కుటుంబంలో మూడు ఉద్యో గాలు సాధించారని విమర్శించారు. మండలంలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో 500 కోట్లతో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటుకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కృషి చేస్తే దానిని ప్రారంభించడంలో మంత్రి వివేక్ పూర్తిగా విఫలమ య్యారని, మంత్రి నిర్లక్ష్యం మూలంగా పరిశ్రమ బెల్లంపల్లికి తరలిపోయిందని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు, పట్టణాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లె, పట్టణాలు అభివృద్ధిలో పూర్తిగా వెనకబడి పోయాయన్నారు. కేసీఆర్ హయాంలో పల్లెలు పచ్చగా ఉండేవని, నేడు ఎక్కడ చూసినా చెత్త చెదారంతో నిండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పల్లెలు పచ్చగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి సంక్షేమం పథకాలు అందించారని గుర్తు చేశారు. తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీ రామ రక్ష అని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం నిత్య ఆలోచించే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు లౌడం శ్రీలత, అసంపల్లి సంధ్యరాణి, గుర్రం శ్రీనివాస్ గౌడ్, పెంచాల మధు, సెగ్గం వెంకటేష్, లతో పాటు బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీలను రాజకీయ పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి

**బీసీ - జేఏసీ, చెన్నూర్ కన్వీనర్ సిద్ది రమేష్ యాదవ్**

**వాస్తవం : మంచిర్యాల :**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకతీతంగా బీసీ సమాజం గెలిపించుకోవాలి. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చిన జనరల్ స్థానంలో బీసీలకు ప్రతిపాదించిన అభ్యర్థుల స్థానంలో ఇతరులు రెబల్‌గా పోటీ చేసిన వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బీసీ జేఏసీ డిమాండ్ చేసింది. దీనికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతును తెలియజేసింది. బీసీలు ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. బీసీ జేఏసీ లీగల్ అడ్వైజర్‌గా అడ్వకేట్ జెక సంజీవ్‌ను ప్రకటించడం జరిగింది. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండపర్తి వెంకటరాజం, రమేష్



నాయి బ్రాహ్మణ సంఘం మామిడి పోచన్న, అడ్డూరి సమ్మయ్య, విశ్వబ్రా హ్మణ సంఘం ఏలేశ్వరం నరసింహ చారి, యాదవ సంఘం నాయకులు అక్కల రాజన్న యాదవ్, బీసీ జేఏసీ నాయకులు ఎర్రోళ్ల సంజీవ్, శివకృష్ణ, చట్లపల్లి శ్రీధర్, రాజేష్ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మంత్రి మల్లేష్ మాదిగ, మండల అధ్యక్షుడు సకినారం మల్లేష్ మాదిగ పాల్గొన్నారు.

# సముద్రంలో కనుమరుగవుతున్న దేశం

**అక్కడి పౌరులకు ఆశ్రయం కల్పిస్తున్న ఆస్ట్రేలియా**

వాతావరణ మార్పుల కారణంగా ఒక దేశం నెమ్మదిగా సముద్రంలో కనుమరుగై పోతున్నది. పొరుగున ఉన్న మరో దేశం అక్కడి ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ అండగా నిలుస్తున్నది. ఇక్కడ కనుమరుగై కలవరపెడుతున్న దేశం తువాలు కాగా, తువాలు పౌరులకు ఆశ్రయం కల్పిస్తున్న దేశం ఆస్ట్రేలియా . గతంలో రెండు దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక ఒప్పందం కింద, తువాలు నుంచి తొలి వలసదారుల బృందం ఈ వారం ఆస్ట్రేలియాలో అడుగుపెట్టింది. వాతావరణ మార్పులవల్ల ముంపునకు గురవుతున్న తమ పౌరులకు 'గౌరవప్రదమైన వలస' అవకాశం కల్పించాలని తువాలు చేసిన విజ్ఞప్తి మేరకు 2023లో ఆస్ట్రేలియాతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం.. తువాలు పౌరులకు ఆస్ట్రేలియా ప్రత్యేక వీసాలు జారీ చేస్తున్నది. ఆ వీసా ద్వారా వారు ఆస్ట్రేలియాలో నివసించవచ్చు, చదువుకోవచ్చు, పని చేసుకోవచ్చు. అర్హత సాధించిన వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం కూడా లభిస్తుంది. అంతేగాక ఆస్ట్రేలియాలో అడుగుపెట్టిన వెంటనే తువాలు వలసదారులకు విద్య, వైద్య బీమా (మెడికేర్), ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయి. సుమారు 11 వేల జనాభా మాత్రమే ఉన్న తువాలు దేశం నుంచి ఈ ఏడాది జూన్‌లో వీసా దరఖాస్తులు ప్రారంభం కాగానే 3 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే తువాలులో మేధోవలసను నివారించేందుకు ఏటా కేవలం 280 మందికి మాత్రమే వీసాలు జారీ చేయాలని నిర్ణయించారు. ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రమవుతున్న వేళ తువాలు పౌరులకు ఆస్ట్రేలియాలో కొత్త



జీవితం ప్రారంభించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. మరోవైపు తమ దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికీ మరిచిపోవద్దని వలస వెళ్తున్న పౌరులకు తువాలు ప్రధాని ఫెలెటి టియో సూచించారు.

# మేల్కోకపోతే పతనమే

- తొలివిడత పల్లె పోరు ఫలితాలు రేవంత్ సర్కార్‌కు హెచ్చరికనే
- నేలవిడిచి సాము చేయడం మానుకోవాలి
- అదిగో ఫ్యూచర్ ఇదిగో సిటీ అనడం ప్రచారానికే
- ఉచిత విద్య,వైద్యమే నిలబెట్టే వాస్తవం
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కారే
- పల్లెల్లో పట్టులేని కమలం
- అధికారం అందుకుంటామన్నది వట్టిదే

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్ల రేవంత్ సర్కార్ పాలనాతీరు ఎట్లున్నదనే ప్రచారం సర్వత్రా ఉంది.రేవంత్ ప్రభుత్వం బాగా పనిచేస్తున్నదని కొంతమంది అంటుండగా, ఇచ్చిన హామీలను అమలు చేయలేక తీవ్రమైన ప్రజావ్యతిరేకత ఎదుర్కొంటోందని మరికొంతమంది అంటున్నారు. ఈ క్రమంలో ఏది నిజం? క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎలా ఉందనే విషయానికి రుజువులు కావాలి.ఇందుకు మంచి రుజువుగా ప్రభుత్వ పనితీరు,ప్రతిపక్షాల ప్రదర్శనలు ఎట్లున్నయో తెలుసుకునే అవకాశం తెలంగాణలో సర్పంచ్‌లు,వార్డు సభ్యుల ఎన్నికల రూపంలో చిక్కింది.మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు అనేక రాజకీయ ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నాయి.రెండేళ్ల రేవంత్ సర్కార్ మీద వ్యతిరేకత ఉందా? ఉంటే ఎంత మేర ఉంది? అధికార కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సా? బీజేపీనా? అనేటువంటి అనేక ప్రశ్నలకు కొంతమేర జవాబులు దొరుకుతున్నాయి.అనేక అంచనాలు,ఆశల నడుమ తెలంగాణలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెల్సిందే. 2023 నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దాంతో పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ఫుల్ స్టాప్ పడింది. దీంతో అదే ఏడాది డిసెంబర్ 7వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. డిసెంబర్ నెలతో సీఎంగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి అయింది.ఈ క్రమంలో సీఎంగా రేవంత్ సక్సెస్ అయ్యారా? రాష్ట్రంలో ఆయన నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజక పాలన సాగించిందా? అనే ప్రశ్నలకు భిన్నవాదనలు ఉన్నాయి.అనేక అంశాల్లో రేవంత్ విఫలం చెందారని క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత ఉందనే వాదం నలువైపుల నుంచి ఉంది.పంచాయతీ మొదటి విడత ఫలితాల్లో అధికారపక్షం 50శాతం సక్సెస్ రేటు సాధించలేకపోయింది.కొందరు ఎమ్మెల్యేలు,మంత్రుల స్వంత నియోజకవర్గాల్లో కూడా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఓటమిపాలయ్యారు.అలాగే సీఎం రేవంత్ రెడ్డి స్వంత జిల్లాలో కూడా ఆశించిన ఫలితాలు రాలేదు.పంచాయతీ మొదటి విడత ఎన్నికల ఫలితాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి గట్టి పోటీనే ఎదుర్కోవాల్సి వచ్చింది. మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకున్న మాట నిజమే కానీ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించలేకపోవడం గమనార్హం.రెండువేల గ్రామ పంచాయతీల్లో విజయ ఢంకా మోగించినా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ గెలుపొందిన సంఖ్యలో సగం స్థానాలను దక్కించుకోవడం విశేషం.ఓ పక్కన బీఆర్ఎస్ పని అయిపోయిందనేవారు తెల్సుకోవాల్సిన విషయం ఒక్కటుంది.పదేండ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం ఆ పార్టీకి తగిలింది కేవలం ఎదురుదెబ్బ మాత్రమే.ఈ గాయం మూలంగా ఇక బీఆర్ఎస్ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ సర్కారే అనేవారి వాదంలో నిజం ఎంత మాత్రం లేదనేది ఈ ఎన్నికల ఫలితాలే చక్కని ఉదాహరణ.ఎందుకంటే అధికార పార్టీని ఢీకొట్టి ఎన్నికల్లో గెలుపొందడం అనేది అంత తేలికైన వ్యవహారమేమీ కాదు.అయినా అధికార పార్టీకి సాధించిన విజయానికి దగ్గర ఫలితాలను అందుకోవడం అంటే ఆ పల్లెల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంకు ఏపాటిదో అర్థం చేసుకోవాలి.అదేవిధంగా మొదటి విడత పంచాయతీ పోరులో మెజార్టీ స్థానాలను దక్కించుకుని మాదే పైచేయి అని చెప్పి.. ప్రజలంతా కాంగ్రెస్ పాలన మీద సంతృప్తితో ఉన్నారని కాంగ్రెస్ నేతలు అనుకోవడం ఆత్మవంఛన చేసుకోవడమే.వ్యతిరేకత లేకపోతే మూడొంతుల పంచాయతీలను దక్కించుకుని ఉండాల్సింది.మరి అలా జరగలేదు కదా? ఇక రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకుంటామని,వచ్చే ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అనేవారు కూడా అర్థం చేసుకో వాల్సిన ముఖ్య అంశం ఒకటి ఉంది.ఈ పార్టీ కేవలం 186 స్థానాల్లో గెలుపొందితే ఇక రాష్ట్రంలో అధికారం ఎలా వస్తుందో చెప్పాలి.అసలు మెజార్టీ ఓటు బ్యాంకు ఉన్నది పల్లెల్లోనే.అలాంటి పల్లెల్లో పట్టులేనప్పుడు ఓ పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారాన్ని కైవసం చేసుకుంటుందో అర్థం కాదు.ఇప్పటికీ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి సరియైన ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమే.ఆ పార్టీకి అన్ని నియోజకవర్గాల్లో బలమైన ఓటు బ్యాంకు ఉంది.నియోజకవర్గాల్లో పోటీ చేయగల అన్నిరకాల సామర్థ్యాలున్న నేతలున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా మెజార్టీ ఓటర్లున్న గ్రామీణ ప్రాంతంలో సరియైన క్యాడర్ ఉంది.అధికార పార్టీని ఎదుర్కోగల నేతలున్నారు.ఈ పరిస్థితుల్లో ఎవరు ఔనన్నా..ఎవరు కాదన్నా..రాష్ట్రంలో ఒకవేళ అధికార మార్పిడి అనేది జరగాల్సిన పరిస్థితి వస్తే అది బీఆర్ఎస్ వైపు మాత్రమే ఉంటుంది తప్ప ఇంకొటి కాదు.ఈ విషయం మరచి ఆచరణ సాధ్యంకాని సిద్ధాంతాలు ఎవరు ఎన్ని చెప్పినా..ఎన్ని రాజకీయ విన్యాసాలు చేసిన అంతా వట్టిదే.వాస్తవానికి మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో ఇంకాస్త మెరుగైన ఫలితాలను కాంగ్రెస్ పార్టీ అందుకోవాల్సి ఉండే.కానీ ప్రభుత్వ వ్యతిరేకతనో లేక స్థానిక ఎమ్మెల్యేల వ్యవహారశైలితోనే నిరాశ తప్పలేదు.అయితే రెండు,మూడోవిడత ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పలేం కానీ అధికార పార్టీ మాత్రం అప్రమత్తంగా లేకపోతే ప్రమాద ఘంటికలు మోగుతున్నట్లే లెక్క.మెజార్టీ జనాలు ఉన్న గ్రామీణ ప్రాంతవాసుల అవసరాలు ..?రైతుల బాగోగులకు తీసుకుంటున్న చర్యలు ఏంటి? అనే అంశాలను లెక్కలోకి తీసుకోకపోతే ఏ సర్కార్ అయినా నేలకరవాల్సిందే.




రెండోవిడత,మూడోవిడత ఎన్నికల సంగతి పక్కనపెడితే మొత్తం మీద రేవంత్ సర్కార్ నిద్ర మేల్కోవాల్సిందే. లేనిపోని భ్రమలు,ఆశలతో కేవలం ప్రచారంతోనే ప్రజలని మభ్యపెట్టొచ్చనుకుంటే పొరపాటే.కొన్ని సందర్భాల్లో ప్రచారంతో నెట్టుకుని రావచ్చు.అదిగో అల్లదిగో.. అంతా బ్రహ్మాండం అనే మితిమీరిన ప్రచారంతో పరాభవాన్నే మూటగట్టుకున్న రాజకీయ ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డికి చక్కని అవకాశం చిక్కింది.అయితే పరిపాలన అనుభవ లేమితోపాటు మితిమీరిన నోటి పదునుతో కోరి కష్టాలను తెచ్చుకుంటున్నారు.వాస్తవాలను మరచి ఆకాశంలో మేడలు కట్టే రాజకీయం చేస్తున్నారు.ఏపీ సీఎం చంద్రబాబు రాజకీయాన్నే తనకు మార్గదర్శకం అనుకుంటున్నారు.ఆచరణ సాధ్యంకాని అమరావతిని ఎలా తన అజెండాగా ఎత్తుకుని గ్రాఫిక్స్‌లో మాత్రమే అదిగో అమరావతి..ఇదిగో సింగపూర్ అనే తరహాలో చంద్రబాబు నాయుడు రాజకీయం చేయడం చూశాం.ఈ ప్రచార ఆర్భాటాన్ని ప్రజలు నమ్మి ఓట్లేస్తే అక్కడ అమరావతి నిర్మాణం లేదు..సింగపూర్ లేదు..కేవలం మున్సిపాలిటీగా మాత్రమే అమరావతి మిగిలిపోయిందనే చర్చ అక్కడ జోరుగా నడుస్తోంది.ఇక అమరావతి తరహాలోనే తెలంగాణలో ఫ్యూచర్ సిటీ అని రేవంత్ ఊదరగొట్టే ప్రచారం చేస్తున్నారు.ఈ ఫ్యూచర్ సిటీ ప్రచారం వెనక రియల్ దందా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నా అందులో పూర్తిగా నిజం లేకపోవచ్చు.నిజంగా రేవంత్ రెడ్డి తన స్వంత ఇమేజ్‌ని సృష్టించుకోవడానికి ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌ని చేపట్టినట్లుగానే అనుకుందాం.అయితే ఈ ఫ్యూచర్ సిటీ అనేది ఆచరణలో సాధ్యపడుతుందా? ఇప్పటికే సర్కార్ ఏర్పడి రెండేళ్లు పూర్తయింది.చివరి ఏడాది లెక్కలోకి రాదు.ఇక మిగిలింది మరో రెండేళ్లు మాత్రమే.ఈ తక్కువ కాలంలో ఇంతటి పెద్ద నిర్మాణం పూర్తయి.. చేసిన ప్రచారం వాస్తవం రూపంలోకి వస్తుందా? అనే యదార్థాన్ని గ్రహించాలి.నిజానికి ఫ్యూచర్ సిటీ నిర్మాణం పూర్తయితే ఎవరికి లాభం? ఎన్ని ఉద్యోగాలు ఇక్కడి తెలంగాణ ప్రజలకు అందుతాయి? అనే ప్రశ్నలకు సరియైన సమాధానం ఉందా?.అలాగే లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి..కంపెనీలతో ఎంఓయులు చేసుకున్నాం అనే ప్రచారం కూడా విపరీతంగా చేయడం విడ్డూరమే.వాస్తవానికి లక్షల కోట్ల పెట్టుబడులు పెడతాం అనే కంపెనీలు నిజంగా అన్ని లక్షల కోట్ల పెట్టుబడులు పెడతాయా? ఎన్ని పెట్టుబడులకు గ్రౌండింగ్ పూర్తయి కంపెనీల నిర్మాణం పూర్తయి స్థానికులకు ఉద్యోగాలు దొరుకుతాయనేదే ముఖ్యం.గతంలో కూడా ఏపీలో పెట్టుబడులు వెల్లువ..ఇన్ని లక్షల కోట్లు అన్ని లక్షల కోట్లు అని గ్లోబల్ సమ్మిట్‌లు ఏర్పాటు చేసి వందల కోట్ల రూపాయల ప్రజాధానాన్ని వృథా చేశారో చూశాం.నిజానికి ఒక రాష్ట్రానికి పారిశ్రామిక విధానం అనేది ఒకటి ఉంటుంది.ఈ పారిశ్రామిక విధానంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే రాయితీలు, మౌలిక వసతుల కల్పనతోపాటు అనేక అంశాలు పొందుపర్చిఉంటాయి.ఏదైనా కంపెనీ ఏదైనా కొత్త వ్యాపారాన్ని మొదలుపెడదాం అనుకుంటే తమకు అనుకూలమైన ప్రదేశం ఎక్కడుందో వెతుక్కుంటుంది.అప్పుడు ఆ రాష్ట్ర ప్రతినిధులతో సంప్రదింపులు చేస్తుంది.అప్పుడు పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు మొదలుపెడుతుంది.అలా ఏర్పాటు చేసిన సంస్థల్లో స్థానికులకే కాదు వివిధ అవసరాలకు అనుగుణంగా సరిపడా నాణ్యమైన సిబ్బందిని నియమించుకుంటాయి. ఇదంతా అన్నిచోట్లా జరిగే పరిణామమే. కేవలం ప్రచారంతోనే ఇంకో వ్యవహారంతోనే లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయనుకుంటే పొరపాటే.అయితే లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి అదిగో ఇదిగో అని ప్రచారం చేపడితే వచ్చే ప్రయోజనం నాలుగురోజుల ముచ్చటే.ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ కూడా వాస్తవాలను మరచి నేలవిడిచి సాము చేసే రాజకీయంలో మునిగిపోవడమే నేటి ఫలితాలకి కారణం. అయితే ఇప్పటి సర్పంచ్ ఎన్నికల మొదటి విడత ఫలితాలు చిన్న విషయమే కావచ్చు.కానీ ఇదో హెచ్చరికలాగా సర్కార్ అప్రమత్తం కాకపోతే పూర్తిగా చేయిదాటిపోయే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత అవసరాలను తీర్చడంతోపాటు విద్య,వైద్యం విషయంలో ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించాలి.ప్రతీ నియోజకవర్గంలో కార్పోరేట్ పాఠశాలలు,వైద్యశాలలను ఢీకొట్టే విధంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో మోడల్ పాఠశాలలు,వైద్యశాలలను నిర్మించి నాణ్యమైన వైద్యాన్ని,విద్యను ప్రజలకు అతితక్కువ ఖర్చులో అందించే దిశగా ఆలోచన చేయాలి.ఉచిత ప్రయాణం కన్నా ఉచిత విద్య,వైద్యం అనేది అత్యావశ్యం.ఎన్నికల ముందు అలివికాని హామీలు ఇచ్చి ఇప్పుడు వాటి అమలును గాలికొదిలేయడం అనేది ప్రజల్ని మోసం చేయడమే. ఇలాంటి హామీలు ఏ రాజకీయ పార్టీ ఇచ్చినా అది తప్పుడు నిర్ణయమే అవుతుంది తప్ప ప్రజలకు మేలు చేసేది కాదు. ఉచిత కానుకలు,ఉచిత చీరలు ఇలా తాత్కాలిక ప్రయోజనాలతోనే ఓట్లు కురుస్తున్నాయనుకుంటే పొరపాటే.కేసీఆర్ రెండోసారి అధికారంలోకి రావడానికి కారణం బతుకమ్మ చీరలో ఇంకొకటో కాదు.అలాగే రేపొద్దున మళ్ళీ రేవంత్ రెడ్డి సర్కారే మళ్ళీ అధికారంలోకి రావాలంటే కేవలం ఇందిరమ్మ చీరలో ఇంకొటో కాదని తెల్సుకోగలగాలి.వాస్తవాలను మరచి కేవలం గ్రాఫిక్స్‌లోనో అంకెల గారడీతోనే ప్రజలను మభ్యపెడితే ఆ రాజకీయం ఒక్క చంద్రబాబు నాయుడి వంటి నేతకే సరిపోయింది కానీ...మిగతా నిష్ప్రయోయజనమే.పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ స్థానాల్లో అధికార పార్టీ విజయం సాధించినా ప్రతిపక్ష పార్టీలు కూడా ఘననీయ ఫలితాలను సాధించడంపై సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజల అవసరాలను తీర్చడంలో వారి అంచనాలను అందుకోవడంలో విఫలం చెందుతున్నామనే సత్యాన్ని అర్థం చేసుకోవాలి.అప్పుడే నేడు చిన్న చిల్లుగా ఏర్పడిన ప్రజావ్యతిరేకత రేపొద్దున సునామీగా మారకుండా చూసుకునే అవకాశంతోపాటు సమయం ఉంటుంది. మరి ఆ దిశగా రేవంత్ ఆలోచిస్తారా? లేక ఇదే ప్రచార మోజులో కాలం వెళ్ళదీస్తారో చూడాలి.

..................

**మానసాని కృష్ణారెడ్డి**
**9618616110**

..............................

**పంచాయతీ ఎన్నికల ఫలి తాల్లో మెజార్టీ స్థానాల్లో అధికార పార్టీ విజయం సాధించినా ప్రతిపక్ష పార్టీలు కూడా ఘననీయ ఫలితాలను సాధించ డంపై సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజల అవసరాలను తీర్చడంలో వారి అంచనాలను అందుకోవ డంలో విఫలం చెందుతున్నామనే సత్యాన్ని అర్థం చేసుకోవాలి.**

# తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ గ్రహీతలు

**జోగులాంబగద్వాల్‌లో సెమినార్‌లో ప్రతిభ**

**కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీ చేతుల మీదుగా ప్రదానం**

**వాస్తవం: వేములవాడ**

తైక్వాండోలో ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ లు సాధించారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండ్ అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ కుమార్ తెలిపారు. వేములవాడ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పుంసే సెమినార్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏడుగురు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ తీసుకున్నారన్నారు. కొరియన్ ఎంబసీ మెంబర్, ఇంటర్నేషనల్ రెఫ్రి, మా స్టర్ వాన్ యంగ్ లి చేతుల మీదుగా మంగళగిరి శ్రీనివాస్ (సుద్దాల), రాచకొండ విజయసింహచారి (నాంపల్లి),



అవధూత రజినీకాంత్ (వేములవాడ), దండుగుల తిరుపతి (నాంపల్లి), దండుగుల దేవయ్య ( నాంపల్లి), దండుగుల శంకర్ (నాంపల్లి), లోలపు రాజు (నాంపల్లి)లు బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్ పొందారని సంతోష్ కుమార్ తెలిపారు. బెల్టులు సాధించిన ఏడుగురిని కొరియన్ మాస్టర్ వాన్ యంగ్ లీ తోపాటు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి అభినందించారు.

# దహన సంస్కారాలకు డబ్బులు లేని నిరుపేద కుటుంబం

**మానవతా దృక్పథంతో**

**బాధిత కుటుంబాన్ని ఆదుకుందాం**


**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వాస్తవం: వేములవాడ**




చందుర్తి మండలం, కిష్టంపేట గ్రామానికి చెందిన కమ్మరి మురళి కమ్మరి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో ఆనిరుపేద కుటుంబానికి పెద్దఆపత్తు వచ్చి పడింది. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు శనివారం సాయంత్రం కన్నుమూయడంతో దహన సంస్కారాలకు కూడా చేతిలో డబ్బులు లేక ఏమిచేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబం ఆదివారం ఉదయం దహన సంస్కారాలు జరగనున్నాయని వారి సన్నిహితులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం అందించి, మీ వంతు సహకారం అందించండని కోరడంతో ట్రస్ట్, ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేయడం జరుగుతుంది. దహన సంస్కారాలకు మీ వంతు సహకారం అందించే దాతలు ట్రస్టు ఫోన్, గూగుల్ పే.నంభర్ 89855 88060కు గాని, 92469 39388 నంబర్ కు అందిస్తే ట్రస్ట్ ద్వారా కొంత కలిపి కిష్టంపేట వెళ్లి మురళి దహన సంస్కారాలకు మనవంతు సహకారం అందించడం జరుగుతుందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ తెలిపారు. మానవకృథతో దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు





**వాస్తవం: వేములవాడ (ఆర్ సి ఇంఛార్జి)**

సమ్మక్క, సారలమ్మ జాతర మహోత్సవానికి ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించడం ఆనవాయితీ కొనసాగుతోంది. రాబోయే సమ్మక్క, సారలమ్మ జాతరకు వేములవాడకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంతాల్లో పలు మౌలిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో తగిన విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, భక్తులు సేద తీరేందుకు చెరువు ప్రాంతాన్ని నీటితో నింపుతున్నారు. అదేవిధంగా క్యూలైన్లను రంగులు సక్రమంగా ఏర్పాటు చేయడంతో పాటు, శుభ్రమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తున్నారు. భక్తులకు తాగునీరు, విశ్రాంతి, భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, జాతరను సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.



## రెండో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**వాస్తవం : ఆందోల్**

అందోల్ మండలంలో రెండో విడత ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. అందోల్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల సంబంధించిన సామాగ్రిని అధికారులు పంపిణీ చేశారు. అందోల్ మండలంలోని 24 గ్రామపంచాయతీలకు గాను, 200 పోలింగ్ కేంద్రాలు, 4 74 మంది సిబ్బంది, 17 బస్సులు ఐదు రూట్లు, మూడు సమస్యాత్మక గ్రామాలు, దాకూర్, తాలెల్మ, నేరడి గుంట, గ్రామాలు ఉన్నాయని సిబ్బంది సాయంత్రం వరకు తమ సమాధితో వారికి కేటాయించిన రూట్లో వెళ్లిపోయారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అందోల్ అధికారులు తెలియపరిచారు.

**మియాపూర్ శ్రీ కాళిమాత పూజారి సందీప్,**

**ఆలయకమిటి సభ్యుడు శ్రవణ్ కుమార్‌పై**

## కేసు నమోదు



**వాస్తవం: శేర్లింగంపల్లి**

మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కాళిమాత ఆలయ పూజారి సందీప్, ఆలయ కమిటి కార్యవర్గ సభ్యుడు శ్రవణ్ కుమార్ (శ్రవణ్ నాయుడు ) పై దళిత గర్భిణీ , ఆమె భర్త పై దాడిచేయడమే కాకుండా, ఆ మహిళా గర్భంపోయి బిడ్డ చనిపోవడానికి కారణమని పిర్యాదు రావడంతో పూజారి సందీప్, శ్రవణ్ కుమార్ లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మియాపూర్ పోలీసులు పలు శిక్షణ కింద కేసు నమోదు చేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

**మండల సర్పంచ్ ఫోరం**

## అధ్యక్షులుగా మరాఠి మల్లిక్



**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మరాఠి మల్లిక్, రాంరావుపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ నరగుల వాణి– గంగస్వామి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. చందుర్తి మండల సర్పంచ్ ఫోరం ఏర్పాటుకు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అశ్నిపత్రి సుధాకర్, చిలుక అంజిబాబు,పోతరాజు నగేష్,కాపిల్ల శంకర్, మందాల అబ్రహం పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డు

**రాహుల్ గాంధీ ద్వారా రిజర్వేషన్లు జాతీయ స్థాయి పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం**

**తాడూరి శ్రీమన్నారాయణ**

**వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ**

ఓబీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ పక్రియ ద్వారా సాధించేందుకు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం నడిపేందుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో వ్యూహరచన జరుగుతుందని ఓ బి సి ఉద్యమకారులు తాదూరి శ్రీమన్నారాయణతో పాటు గుంటి స్వరూప కృష్ణ మల్లికార్జున హసీనా తెలిపారు. శనివారం న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం సందర్శించి జాతీయ స్థాయిలో ఓ బి సి ఉద్యమం ఆవశ్యకతపై ఏఐసిసి అగ్ర నాయకులకు వివరించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీమన్నారాయణ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వము లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై అసెంబ్లీ గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి బిల్లు పంపిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టలేదని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లు పై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించాలని ఏఐసిసి పెద్దలను కోరినట్లు తాదూరి శ్రీమన్నారాయణ తెలిపారు. రాష్ట్రపతికి పంపిన బిసి బిల్లును బిజెపి భాగస్వామ్య ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు 42% రిజర్వేషన్లపై పార్లమెంట్లో ప్రస్తావించకపోవడం సిగ్గుచేటు అన్నారు బీసీ ప్రధాన మంత్రి అయిన మోడీ 50% బీసీ సీలింగ్ను రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించాలని శ్రీమన్నారాయణ డిమాండ్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేక



వైఖరి అవలంబిస్తుందని ఈ బి.సి రిజర్వేషన్ వర్తింప చేయడం ద్వారా అర్థమైనట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జో దో యాత్రలో భాగంగా రాజ్యాంగం ప్రకారం సంపదలో ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాలలో ఎవరి వాటవారికి ఇచ్చేందుకు రవి ముందుకు రావడం అర్హనీయమని అన్నారు రాహుల్ గాంధీ ద్వారానే ఘట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో ఓబీసీ రిజర్వేషన్ల సాధన జరుగుతుందని భారత ప్రజలు ఎదురుచూస్తున్నట్లు వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

---

## క్రీడలకు మునిసిపల్ శాఖ సహకారం ఉంటుంది

**కమిషనర్ ఆకుల వెంకటేష్**



**వాస్తవం, పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి మునిసిపల్ పరిధిలో జరిగే క్రీడలకు తమశాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని పెద్దపల్లి మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే పెద్దపల్లి ప్రీమియర్ లీగ్ పోస్టరును శనివారం ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంటులు ఉపయోగపడుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పిపిఎల్ నిర్వాహకులు రాధాస్వామి, క్రాంతిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, టిపిఎస్ వినయ్, సాబీర్ ఖాన్, రేవల్లి స్వామి, కానుకుర్తి కార్తీక్, బండి అనిల్, బూత్కూరి రాజేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్, వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలో అరబిందో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్, వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం జరిగాయి. పలు ప్రాంతాలనుండి 40 పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ అరబిందో కాకతీయ ప్రైమరీ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. పెరుక మేఘన 5వ తరగతి, చిప్ప భవాని 2వ తరగతి కన్సోలేషన్ బహుమతులు కైవసం చేసుకోవడం జరిగింది. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రసంసా పత్రాలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్ అందించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థులను అభి



నందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్లు విద్యార్థులకు తగిన తర్ఫీదు అందించిన ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండంట్ ఆర్.వి రమణారావు, డైరెక్టర్ మణి అభినందించారు.

## సారంపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

**వాస్తవం: తంగళ్ళపల్లి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లను సందర్శించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎందరు ఓటర్లు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు కోసం సిద్ధం చేసిన వీల్ చైర్, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఓటింగ్, పూర్తి అయిన తర్వాత చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈపరిశీలనలో సీపీఓ శ్రీనివాసాచారి, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీఓ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# 42% బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో ధర్నాలు




**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

ఓబీసీ జాతీయ సెమినార్ ఢిల్లీ జాతీయ జిసి సంక్షేమ సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్లు కోమటిపల్లి రాజేందర్, తాళ్లపల్లి మనోజ్ కుమార్,శ్రీమన్నారాయణ.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జేఏసీ,చైర్మన్,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడారు.బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి.స్థానిక సంస్థలను రద్దు చేసి,జీవో నెం: 09 ప్రకారం నిర్వహించాలి,42% రిజర్వేషన్లు కల్పించాలి.జనాభా ప్రకారం ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెంచాలి.కేంద్ర,రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్ తొలగించాలి.ఓబీసీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రవేశపెట్టాలి.ఓబీసీ విద్యార్థులకు జాతీయ స్థాయి రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టళ్లు కల్పించాలి.ఓబీసీ ఉద్యోగులకు (పదోన్నతులలో) రిజర్వేషన్లు కల్పించాలి.ఇవే డిమాండ్లు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ అరుణ్ కుమార్, స్టేట్ బి.సి.జేఏసీ నాయకులు నీలం వెంకటేష్,ఆది మల్లేష్,గుజ్జ సత్యం,పాల్గొన్నారు.



## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**వాస్తవం: తంగళ్ళపల్లి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఎస్ ఈ సీ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన వాహనాల్లో అధికారులు, సిబ్బంది సామగ్రితో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, డీపీఓ షరీఫుద్దిన్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర  స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించే పనులను ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు.రాబోయే రోజుల్లో సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల జాతరకు ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రోడ్లు, ఆలయ ప్రాంగణం శుభ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు.భక్తులు సౌకర్యంగా, శుభ్రమైన వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

## పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ



**వాస్తవం: ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్ర వాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది, వ్యాక్సిన్‌లు, మందుల స్టోర్ రూంలో పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

**- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైంది**

**- తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



సిద్దిపేట జిల్లాలో నేడు రెండో విడత స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీడీజెఎసి) అధ్యక్షులు పిడిచెట్టి నారాయణ, గౌరవ అధ్యక్షులు పిల్లి అంజయ్య, గౌరవ సలహాదారులు శ్రీశైలం, ఉప అధ్యక్షులు గంధమాల జగన్, బాబు, దుర్గయ్య, శ్రీనివాస్ శనివారం అధికారులను కోరారు. ఈ సందర్భంగా (టీజీడీజెఎసి) నాయకులు మాట్లాడుతూ... నేడు జరిగే రెండో విడత స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని అన్నారు. దివ్యాంగులు ఓటు వేసేందుకు వచ్చే ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, వీల్ చైర్తో పాటు చూపులేని అంధులను పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లేందుకు ఎస్కార్ట్‌ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం దివ్యాంగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ దివ్యాంగుల యాక్షన్ కమిటీ (టీజీడీజెఎసి) తరపున కోరారు.

# దాతల సేవలు అభినందనీయం

**గురుకుల పాఠశాలకు బ్యాండ్ సెట్ బాహుకరణ**



**వాస్తవం : అడ్డగూడూరు :** పాఠశాల అభివృద్ధికి దాతల సేవలు అభినందనీయమని అడ్డగూడూరు  సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ కొనియాడారు. శనివారం నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండలం, లెంకలపల్లి గ్రామానికి చెందిన 5వ తరగతి విద్యార్థిని  కొమ్ము లాస్య తండ్రి  కొమ్ము శ్రీశైలం పాఠశాలకి 35 వేలు విలువైన బ్యాండ్ సెట్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో  పాఠశాల ప్రిన్సిపాల్  ఝాన్సీ, ఉపాధ్యాయులు, పిఈటిలు జ్యోతి, అశ్విని, స్కూల్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, అమ్మ ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ యర్రోళ్ల సురేష్, బొబ్బలి యాదగిరి, సూరారం భాస్కర్, కుడుతాల అశోక్, జిల్లా రాజేందర్, నరేష్  పాల్గొన్నారు.